**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 07 మే, 2020.**

## విశాఖ ఎల్.జి. పాలిమర్స్ ప్రమాదంపై సిపియం దిగ్భ్రాంతి

విశాఖపట్నం పాలీమర్స్ కెమికల్ ఫ్యాక్టరీలో అర్థరాత్రి గ్యాస్ లీక్‌తో ఇప్పటికి 10 మంది మరణించారు. 1000 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన పట్ల సిపియం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది. దీనికి పాలిమర్స్ కంపెనీ ఎల్.జి. బాధ్యత వహించి మరణించినవారికి, క్షతగాత్రులకు నష్టపరిహారం చెల్లించాలి. ఈ ప్రమాద ఘటనలో మరణించినవారికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుంది.

సౌత్ కొరియా ఎల్.జి. కంపెనీ యాజమాన్యం భద్రతా చర్యలు నిర్లక్ష్యం చేసినందువల్ల ఈ ప్రమాదం సంభవించింది. రాత్రి షిఫ్టుల్లో ఉన్న 4గురు మరణించారు. ఈ గ్యాస్ లీక్ వల్ల బయటి ప్రజలు 5గురు మరణించారు. 1000 మంది ఆసుపత్రుల్లో చేరడంతో ఆ ప్రాంతమంతా భయాందోళనలు నెలకొన్నాయి. ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్న వారికి మంచి వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని, దానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం. కరోనా నేపథ్యంలో ప్రయివేటు ఆసుపత్రులు వీళ్ళను చేర్చుకోవడానికి నిరాకరిస్తే నేరుగా కింగ్‌జార్జ్ ఆసుపత్రికి ఆలస్యంగా చేరుకోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. విషయవాయువును గ్రామాలకు చేరేదాకా యాజమాన్యం వైపునుండి ప్రజలకు ఎలాంటి హెచ్చరికలు చేయలేదు.

ఈ ఘటనమీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయ విచారణకు పూనుకోవాలి. యాజమాన్యంపై కేసు పెట్టి అరెస్టు చేయాలి. సహాయ కార్యక్రమాల అమలుకు అనుభవజ్ఞులైన ఉన్నతాధికారుల టీం నియమించాలని డిమాండ్ చేస్తున్నాం. విశాఖపట్నం నగర పరిసరాల్లో ప్రతి నెలా ఏదో ఒకమూల, ఏదో ఒకరోజు, ఏదో ఒక యాక్సిడెంట్ ఈ ఇండస్ట్రీస్‌లో జరుగుతున్నాయి. అందువల్ల ఇండ్రస్ట్రీయల్ సెక్యూరిటీ మీద ఆడిట్ నిర్వహించాలి. భద్రతా చర్యల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడానికి కారణాలు వెలికి తీయాలి. గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వాలు అనుసరించిన విధానాలే లోపభూయిష్టమైన భద్రతాచర్యలకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా సరే విశాఖపట్నంలో ఉన్న పరిశ్రమలన్నింట్లో కూడా భద్రతా చర్యల్ని ఆడిట్ చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పేనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి